జాతీయ తెలుగు దినపత్రిక
RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISH IN HYDERABADH | సంపుటి : 01 సంచిక : 204 | SANDESHAM TIMES | శనివారం 20 - 12 - 2025 | SANDESHAM TIMES TELUGU DAILY

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.




# అమరావతి కనెక్టివిటీయే లక్ష్యం

## కేంద్ర మంత్రి గడ్కరీతో సీఎం చంద్రబాబు భేటీ

ఢిల్లీలో కేంద్ర మంత్రి గడ్కరీతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ

అమరావతికి జాతీయ రహదారుల అనుసంధానంపై ప్రధానంగా చర్చ

కృష్ణా నదిపై ఆరు లేన్ల ఐకానిక్ వంతెన నిర్మించాలని విజ్ఞప్తి

హైదరాబాద్-అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రతిపాదన

రాజధానిని లాజిస్టిక్స్ నోడ్?గా తీర్చిదిద్దడమే లక్ష్యమని వెల్లడి

**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి అత్యుత్తమ రహదారి కనెక్టివిటీని కల్పించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర రహదారి రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. రాజధాని నగరాన్ని దేశంలోని ప్రధాన నగరాలతో అనుసంధానించే కీలకమైన జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా దేశంలో జాతీయ రహదారుల నెట్వర్క్ ను బలోపేతం చేయడంలో గడ్కరీ చేస్తున్న కృషిని చంద్రబాబు ప్రశంసించారు. ఈ సమావేశంలో అమరావతి అభివృద్ధికి

2

సంచలన నిర్ణయం తీసుకున్న
# తెలంగాణ సర్కార్

## తెలంగాణలో సహకార రంగ ప్రక్షాళనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది

- తెలంగాణలో సహకార రంగ ప్రక్షాళనకు ప్రభుత్వం శ్రీకారం.....
- రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 904 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు
- 9 జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల పాలకవర్గాలను రద్దు
- గతంలో పొడిగించిన పదవీ-కాలం ముగియడంతో ఈ నిర్ణయం



రేవంత్ రెడ్డి

**తెలంగాణ, సందేశం టైమ్స్ :** తెలంగాణలో సహకార రంగ ప్రక్షాళనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 904 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు , 9 జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల పాలకవర్గాలను రద్దు చేస్తూ వ్యవసాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో పొడిగించిన పదవీకాలం ముగియడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం వీటి నిర్వహణ కోసం పర్సన్ ఇన్ చార్జిలను నియమించాలని ఆదేశించింది. కొత్త జిల్లాల ప్రాతిపదికన ఈ సంఘాలను పునర్వ్యవస్థీకరించే యోచనలో ప్రభుత్వం ఉంది. తదుపరి ఎన్నికలు నిర్వహించే వరకు ఈ ఇన్ చార్జిలే బాధ్యతలు చూస్తారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకార రంగంలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల చైర్మన్లు, డైరెక్టర్లతో కూడిన పాలకవర్గాలను రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతోపాటు తొమ్మిది జిల్లాలకు చెందిన జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల పాలకవర్గాలను కూడా తొలగిస్తూ శు క్రవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని సహకార రాజకీయాల్లో కొత్త సమీకరణాలు మొదలయ్యాయి.

2

# ఎమ్మెల్యే సవాల్‌ను స్వీకరిస్తున్నా

## మంగళగిరితో పోటీ పడతామన్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సవాల్ స్వీకరించిన లోకేశ్

కష్టకాలంలో అండగా నిలిచిన ఆదిరెడ్డి కుటుంబానికి రుణపడి ఉంటానని వెల్లడి

ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని వ్యాఖ్యలు

జగన్ బెదిరింపులకు భయపడేది లేదని స్పష్టీకరణ

వచ్చే 15 ఏళ్లు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని ధీమా



**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :** అభివృద్ధిలో, పార్టీ బలోపేతం చేసే విషయంలో మంగళగిరి నియోజకవర్గంతో పోటీ పడతామంటూ రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చేసిన సవాల్‌ను తాను

మిగతాది 2 లో...

# పేద విద్యార్థిని కోసం సొంత ఇల్లు తాకట్టు పెట్టిన హరీశ్ రావు

- పేద టైలర్ కుమార్తె పీజీ వైద్య విద్యకు ఆర్థిక కష్టాలు
- ఆదుకునేందుకు ముందుకొచ్చిన మాజీ మంత్రి హరీశ్ రావు
- సొంత ఇంటిని తాకట్టు పెట్టి రూ. 20 లక్షల లోన్ మంజూరు
- వ్యక్తిగతంగా మరో లక్ష రూపాయల ఆర్థిక సాయం
- హరీశ్ రావు దాతృత్వంపై సర్వత్రా ప్రశంసలు

2

**తెలంగాణ, సందేశం టైమ్స్ :** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మరోసారి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఓ నిరుపేద విద్యార్థిని ఉన్నత చదువుకు ఆర్థిక సమస్యలు అడ్డురావడంతో, తన సొంత ఇంటినే బ్యాంకులో మార్టిగేజ్ చేసి విద్యా రుణం ఇప్పించారు. రాజకీయ నేతగా



# గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు

## పథకం పేరు మార్పు సరికాదన్న వినోద్ కుమార్

రాష్ట్ర ప్రభుత్వానికి 40 శాతం నిధుల నిబంధన శోచనీయమన్న మాజీ ఎంపీ

ప్రాథమిక హక్కును మోదీ ప్రభుత్వం నీరుగారుస్తోందని ఆరోపణ

**తెలంగాణ, సందేశం టైమ్స్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగింపు అంశంపై బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ స్పందించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు చేయడం సముచితం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. 2005లో వచ్చిన ఉపాధి

మిగతాది 2 లో...



# గోదావరి వాటర్ గ్రిడ్ పనులకు శంకుస్థాపన

ఉభయ గోదావరి జిల్లాల కోసం వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు

రూ.3,050 కోట్ల వ్యయంతో 67 లక్షల మందికి లబ్ధి

రెండేళ్లలో ప్రాజెక్టు పూర్తి చేయాలని ప్రభుత్వ లక్ష్యం



**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :** ఉమ్మడి గోదావరి జిల్లాల ప్రజల దశాబ్దాల కలను సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం కీలక అడుగు వేస్తోంది. సుమారు రూ.3,050 కోట్ల భారీ వ్యయంతో చేపట్టనున్న గోదావరి వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు పనులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రేపు శంకుస్థాపన చేయనున్నారు. పెరవలి

మిగతాది 2 లో...

# అదే నిజమైతే 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించు

- 66 శాతం ప్రజలు కాంగ్రెస్‌తోనే ఉన్నారని రేవంత్ రెడ్డి చెప్పారన్న కేటీఆర్
- అదే నిజమైతే 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు రావాలని సవాల్
- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్లలో కాంగ్రెస్ 10 సీట్లు గెలవలేదన్న కేటీఆర్
- ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో గెలిచిందన్న కేటీఆర్

మిగతాది 2 లో...

## గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు



హామీ చట్టం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో గణనీయమైన మార్పులు చోటు చేసుకున్నాయని, చట్టాన్ని మెరుగుపరుస్తున్నామనే సాకుతో మార్పులు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ చట్టం స్థానంలో 'వీబీ జీ రామ్ జీ' తీసుకువచ్చిందని అన్నారు. గతంలో 'నరేగా' పథకం కింద కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులను, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధులను భరించగా, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు భరించాలని నిబంధన విధించడం శోచనీయమని ఆయన అన్నారు. పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని చేసిన పోరాటాల ఫలితంగా పార్లమెంటులో చట్టం ఆమోదం పొందినప్పుడు తామంతా మద్దతు తెలిపినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈ ప్రాథమిక హక్కును నిర్వీర్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేస్తేనే కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందనే నిబంధన అసంబద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఉత్తరాది రాష్ట్రాలు, ఈశాన్య రాష్ట్రాలు ఆర్థికంగా అంత బలంగా లేవని, ఆ రాష్ట్రాలు 40 శాతం నిధులు ఇవ్వలేవని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కొత్త విధానం ఆయా రాష్ట్రాల్లో పేదరికాన్ని మరింత పెంచే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను రాష్ట్ర ప్రభుత్వాలు సరిగా అమలు చేయడం లేదని విమర్శించారు. రానున్న రోజుల్లో ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి, రద్దు చేసే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నరేగా పథకం ద్వారా దేశంలో 8.9 కోట్ల మంది ప్రజలు జాబ్ కార్డులు పొంది గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పొందుతున్నారని, ఈ పథకాన్ని రద్దు చేస్తే వీరందరికీ తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## పేద విద్యార్థిని కోసం సొంత ఇల్లు తాకట్టు పెట్టిన హరీశ్ రావు

మాత్రమే కాకుండా మానవతావాదిగా తన ప్రత్యేకతను మరోసారి నిరూపించుకున్నారు. వివరాల్లోకి వెళితే... సిద్దిపేటకు చెందిన టైలర్ కొంక రామచంద్రం కుమార్తె మమత ఎంబీబీఎస్ పూర్తి చేశారు. తాజాగా పీజీ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, మహబూబ్‌నగర్‌లోని ఎస్వీఎస్ మెడికల్ కళాశాలలో ఆప్తమాలజీ విభాగంలో కన్వీనర్ కోటాలో సీటు దక్కించుకున్నారు. అయితే, ఏటా రూ. 7.50 లక్షల ఫీజు చొప్పున మూడేళ్లపాటు చెల్లించాల్సి ఉండగా, ఆ కుటుంబం అంత పెద్ద మొత్తాన్ని భరించే స్థితిలో లేదు. బ్యాంకులు కూడా ఆస్తులు లేకుండా రుణం ఇచ్చేందుకు నిరాకరించాయి. ఫీజు చెల్లింపు గడువు దగ్గర పడటంతో ఏం చేయాలో తెలియక వారు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ కష్టాన్ని మమత తండ్రి హరీశ్ రావు దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించారు. సమయం తక్కువగా ఉండటంతో సిద్దిపేటలోని తన నివాసాన్ని యూనియన్ బ్యాంకులో మార్టిగేజ్ చేసి రూ. 20 లక్షల విద్యా రుణం మంజూరు చేయించారు. అంతేకాకుండా హాస్టల్ ఫీజుల కోసం మరో లక్ష రూపాయలను తన సొంత నిధుల నుంచి అందించి ఆ విద్యార్థిని చదువుకు భరోసా ఇచ్చారు. హరీశ్ రావు తన ఇంటిని తాకట్టు పెట్టడం ఇది తొలిసారి కాదు. గతంలో సిద్దిపేట ఆటో కార్మికుల సంక్షేమం కోసం కూడా ఇలాగే తన ఇంటిని మార్టిగేజ్ చేసి, వారి కోసం 'ఆటో క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ' ఏర్పాటుకు తోడ్పడ్డారు. ఒక నిరుపేద విద్యార్థిని డాక్టర్ కావాలన్న కలను సాకారం చేసేందుకు హరీశ్ రావు చూపిన చొరవపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## గోదావరి వాటర్ గ్రిడ్ పనులకు శంకుస్థాపన

వద్ద జాతీయ రహదారి 216ఏ సమీపంలో ఈ కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఐదు జిల్లాల్లోని 67.82 లక్షల మందికి సురక్షితమైన, శుద్ధి చేసిన తాగునీటిని అందించనున్నారు. ఈ బృహత్తర పథకంలో భాగంగా ధవళేశ్వరం, బొబ్బర్లంక, వేమగిరి వద్ద గోదావరి జలాలను సేకరించి, అత్యాధునిక సాంకేతికతతో శుద్ధి చేస్తారు. మొత్తం రెండు దశల్లో ఈ పనులు చేపట్టనున్నారు. తొలి దశలో రూ.1,650 కోట్లతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని 11 నియోజకవర్గాల్లో 39.64 లక్షల మందికి, రెండో దశలో రూ.1,400 కోట్లతో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిధిలోని 12 నియోజకవర్గాల్లో 28.18 లక్షల మందికి తాగునీటిని అందిస్తారు. జల్ జీవన్ మిషన్ నిధులతో చేపట్టే ఈ ప్రాజెక్టును రాబోయే రెండేళ్లలో పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్టుపై రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గోదావరి డెల్టా ప్రజల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. భూగర్భ జలాలు కలుషితం కావడం వల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, ఈ సమస్యకు వాటర్ గ్రిడ్ ద్వారా స్వస్తి పలుకుతామని ఆయన అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను నిర్మించి, పైప్‌లైన్ల ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన నీటిని సరఫరా చేస్తామని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చుతోందని తెలిపారు. శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేస్తున్న పవన్ కల్యాణ్‌కు ఘనస్వాగతం పలకాలని, ప్రజలు, కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## లబ్బైక్ ఉమ్రా ట్రావెల్స్ ను అభినందించిన :: అజీజ్



**నెల్లూరు సిటీ సందేశం టైమ్స్ న్యూస్** నెల్లూరు నగరంలోని స్థానిక హరినాథపురం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ నివాసంలో నెల్లూరు నగరంలోని పెద్ద బజార్ నందు సయ్యద్ షబానా పర్వీన్ ఆధ్వర్యంలో ప్రారంభించిన లబైక్ హజ్ ఉమ్రా టూర్స్ అండ్ ట్రావెల్స్ వారు ప్రవేశపెట్టిన 95 వేల రూపాయలకే ఉమ్రా యాత్ర విశేషాల గోడపత్రికను అబ్దుల్ అజీజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార రంగంలోకి ముస్లిం మహిళలు ప్రవేశించడం హర్షించదగ్గ విషయమని సయ్యద్ షబానా పర్వీన్ ముస్లింలకు పవిత్రమైన హజ్, ఉమ్రా, యాత్రల కొరకు ప్రత్యేకమైన సేవలు అందిస్తున్నారని అలాగే కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ప్రపంచంలోని అన్ని దేశాలకు సంబంధించిన విహార యాత్రలను, పాస్పోర్ట్ సేవలు, విహారయాత్రలకు సంబంధించిన తదితర సేవల అందిస్తున్నారని కావున ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, కార్పొరేటర్ కరిముల్లా, మొయినుద్దీన్, కాలేషా, ఖలీల్, రిజ్వాన్, ఇంతియాజ్, సమీయుల్లా, నగరానికి చెందిన ముస్లిం మైనారిటీ పెద్దలు ప్రముఖులు పాల్గొన్నారు.......

# ఎమ్మెల్యే సవాల్‌ను స్వీకరిస్తున్నా

మనస్ఫూర్తిగా స్వీకరిస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ప్రేమతో ప్రజల మనసులను గెలుచుకుంటూ, వారితో మమేకమై ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. రాజమండ్రిలోని చెరుకూరి వీర్రాజు సుబ్బలక్ష్మి కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం జరిగిన రాజమండ్రి పట్టణ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతల సమన్వయ సమావేశంలో లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచిన ఆదిరెడ్డి కుటుంబాన్ని జీవితంలో మర్చిపోలేనని భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. "చంద్రబాబు గారిని 53 రోజుల పాటు అక్రమంగా ఇదే రాజమండ్రి జైలులో బంధించినప్పుడు ఆదిరెడ్డి కుటుంబం మాకు అండగా నిలిచింది. శాసనసభలో నా తల్లిని అవమానించినట్లే, ఆదిరెడ్డి భవానీ గారిని కూడా అవమానించారు. ఎన్నో ఇబ్బందులు పెట్టినా, జై తెలుగుదేశం నినాదానికే ఆ కుటుంబం కట్టుబడింది. నాడు, నేడు, ఎప్పుడూ టీడీపీ కూడా ఆదిరెడ్డి కుటుంబానికి అండగా నిలుస్తుంది" అని లోకేశ్ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసును తన కుటుంబ సభ్యుడిలా భావిస్తానని ఆయన



స్పష్టం చేశారు.

**కూటమి ప్రభుత్వం ప్రతి హామీని నిలబెట్టుకుంది** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుందని లోకేష్ తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు, తీవ్ర అనారోగ్యంతో మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేల పింఛను అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని గుర్తుచేశారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికీ ఆర్థిక సాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్ల వంటి హామీలను అమలు చేస్తున్నామని వివరించారు. 150 రోజుల్లోనే డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేసి 16 వేల ఉపాధ్యాయ పోస్టులు, 6 వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేశామని చెప్పారు. "ఏపీకి బ్రాండ్ చంద్రబాబు నాయుడు గారే. ఆయన నాయకత్వం వల్లే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తరలివస్తున్నాయి," అని అన్నారు.

**'వైనాట్ 175' అన్నారు... ఇప్పుడు 'టీమ్ 11'కే పరిమితం అయ్యారు!** రాష్ట్రంలో ఓ సైకో ఇంకా అరెస్టులు చేస్తానని బెదిరిస్తున్నాడని, అలాంటి బెదిరింపులకు భయపడేది లేదని లోకేశ్ పరోక్షంగా జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. "53 రోజులు మా నాయకుడిని జైల్లో పెట్టి ఏం సాధించారు? మీ కంటే ముందు చాలా మంది పెద్ద మాటలు మాట్లాడారు, వారి పరిస్థితి ఏమైందో గుర్తుంచుకోవాలి. చట్టాన్ని ఉల్లంఘించిన వారిని కూటమి ప్రభుత్వం వదిలిపెట్టదు" అని హెచ్చరించారు. 'వై నాట్ 175' అన్నవారు ఇప్పుడు 'టీమ్ 11'కే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు.

**కూటమి మధ్య నో విడాకులు!** తెలుగుజాతి ఉన్నంత వరకు టీడీపీ ఉంటుందని, పార్టీని ఎవరూ ఏమీ చేయలేరని అన్నారు. కుప్పం, హిందూపురంలాగే రాజమండ్రిని కూడా టీడీపీకి కంచుకోటగా మార్చాలని, చరిత్ర సృష్టించాలన్నా, తిరగరాయాలన్నా అది టీడీపీతోనే సాధ్యమని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కూటమి పార్టీల మధ్య చిచ్చుపెట్టే కుట్రలు జరుగుతాయని, వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "కూటమి మధ్య నో క్రాస్ ఫైర్, నో మిస్ ఫైర్, నో విడాకులు. వచ్చే 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వమే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంది" అని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# అదే నిజమైతే 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించు



**తెలంగాణ, సందేశం టైమ్స్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. రాష్ట్రంలో 66 శాతం ప్రజలు కాంగ్రెస్‌తోనే ఉన్నారని రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనను ఆయన తప్పుబట్టారు. నిజంగా అంత మద్దతు ఉంటే, బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. అప్పుడు తెలంగాణ ప్రజానీకం ఎవరి వైపు ఉందో తెలుస్తుందన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కనీసం 10 సీట్లు కూడా గెలవలేదని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో విజయం సాధించిందన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిశాయి కాబట్టి, ఎన్నికల నాటి విభేదాలను పక్కన పెట్టి కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సిరిసిల్లలో ఉన్న 57 ఎంపీటీసీ స్థానాలను గెలుచుకునేలా కార్యకర్తలు కృషి చేయాలని కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్‌పై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ గెలుపును చూసి కాంగ్రెస్ ఆందోళన చెందుతోందని ఆయన అన్నారు. ఓటమి పాలైన అభ్యర్థులు ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట మార్చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలాగే ఫిరాయింపు ఎమ్మెల్యేలు కూడా మాటలు మారుస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరానని కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు. ఇప్పుడు మాటమార్చి బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామని చెబుతున్నారని విమర్శించారు. ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని పరిస్థితిలో కడియం, పోచారం ఉన్నారని ఎద్దేవా చేశారు. స్వార్థపూరిత పదవుల కోసం వారు పాకులాడుతున్నారని ఆరోపించారు. గెలుపు కోసం కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్ వెంటే ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా రెపరెపలాడటమే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. సర్పంచ్ అయినా, ఎమ్మెల్యే, ఎంపీలు అయినా ప్రజల కోసమే పనిచేయాలని సూచించారు. ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ నిధులు ఫైనాన్స్ కమిషన్ నుంచి వస్తాయని, వాటిని ఆపే అధికారం ముఖ్యమంత్రితో సహా ఎవరికీ లేదని తేల్చి చెప్పారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు వచ్చినప్పుడు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మాదిరిగానే పోరాడదామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జనవరిలో ఎన్నికలు వస్తే ఆ దిశగా ముందుకు సాగుదామని, లేదంటే బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు, కొత్త గ్రామ, మండల, జిల్లా కమిటీలను వేసుకుందామని తెలిపారు. యువతకు, సీనియర్లకు సమానంగా అవకాశాలు కల్పిద్దామని ఆయన పేర్కొన్నారు.

# అమరావతి కనెక్టివిటీయే లక్ష్యం



అత్యంత కీలకమైన రెండు ప్రధాన ప్రాజెక్టులను చంద్రబాబు ప్రస్తావించారు. కృష్ణా నదిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఆరు లేన్ల ఐకానిక్ కేబుల్ స్టేడ్ వంతెన నిర్మాణ బాధ్యతను జాతీయ రహదారుల సంస్థ (%చీనాూ×%) చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. మూలపాడు వద్ద నిర్మించ తలపెట్టిన ఈ వంతెన, అమరావతిని మూడు కీలక జాతీయ రహదారులతో అనుసంధానిస్తుందని వివరించారు. విజయవాడ-హైదరాబాద్, చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారులతో పాటు తీరప్రాంత రోడ్ కారిడార్‌తో ఈ వంతెన రాజధానికి వారధిగా నిలుస్తుందని తెలిపారు. ఒక ప్రధాన నదిపై నిర్మించే ఈ ఐకానిక్ వంతెన రాష్ట్ర రాజధానికి అత్యంత ముఖ్యమైన ప్రాజెక్టు అని, దీని నిర్మాణాన్ని కేంద్రమే చేపట్టాలని కోరారు. అలాగే, హైదరాబాద్ నుంచి అమరావతి వరకు ప్రతిపాదించిన గ్రీన్ ఫీల్డ్ హైవే గురించి కూడా చంద్రబాబు చర్చించారు. ఈ హైవే నిర్మాణం పూర్తయితే రెండు నగరాల మధ్య హై-స్పీడ్ యాక్సెస్ ఏర్పడుతుందని, తద్వారా ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు కేవలం కనెక్టివిటీని మెరుగుపరచడమే కాకుండా, అమరావతిని జాతీయ రహదారి గ్రిడ్‌లో ఒక ప్రధాన మొబిలిటీ కేంద్రంగా, లాజిస్టిక్స్ నోడ్‌గా మారుస్తాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. గ్రీన్ ఫీల్డ్ నగరంగా అభివృద్ధి చెందుతున్న అమరావతికి ప్రత్యక్ష, పరోక్ష నెట్వర్క్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను ఆయన గడ్కరీకి వివరించారు. ఈ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

**పదవీకాలం ముగింపు..** రాష్ట్రంలోని సహకార సంఘాలకు గత ప్రభుత్వం హయాంలో 2020 ఫిబ్రవరి 13న ఎన్నికలు జరిగాయి. నిబంధనల ప్రకారం ఐదేళ్ల పదవీకాలం ఈ ఏడాది ఫిబ్రవరితోనే ముగిసింది. అయితే, పరిపాలనాపరమైన కారణాల దృష్ట్యా అప్పట్లో ప్రభుత్వం వీరి పదవీకాలాన్ని మరో ఆరు నెలల పాటు పొడిగించింది. ఆ పొడిగింపు గడువు కూడా ఆగస్టు 14వ తేదీతోనే పూర్తి కావడంతో, ప్రస్తుత ప్రభుత్వం పాత పాలకవర్గాలను పూర్తిగా రద్దు చేస్తూ తుది నిర్ణయం తీసుకుంది.

**రైతు సంక్షేమంలో సహకార సంఘాల పాత్ర..** గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు సహకార సంఘాలు వెన్నెముక వంటివి. రైతులకు అవసరమైన తక్షణ సాయాన్ని అందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. సాగు అవసరాల కోసం రైతులకు స్వల్పకాలిక , మధ్యకాలిక రుణాలను అందజేయడం చేస్తుంటాయి. వీటితో పాటు.. సొసైటీల ద్వారా సబ్సిడీపై నాణ్యమైన ఎరువులు, విత్తనాలను రైతులకు సరఫరా చేస్తాయి. ప్రభుత్వం మద్దతు ధరతో చేపట్టే ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో పీఏసీఎస్ కీలక బాధ్యత వహిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే వ్యవసాయ అనుబంధ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడం కూడా దీని బాధ్యత.

**పర్సన్ ఇన్ చార్జ్ పాలన దిశగా..** పాలకవర్గాల రద్దు నేపథ్యంలో.. పీఏసీఎస్, డీసీసీబీల నిర్వహణ స్తంభించకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది. తదుపరి ఎన్నికలు నిర్వహించే వరకు లేదా కొత్త ఉత్తర్వులు వచ్చే వరకు ఈ సంస్థల బాధ్యతలను పర్సన్ ఇన్ చార్జ్ (%ూవతీంశీఅ ×అ జష్ట్రుతీస్త్రవ%) కమిటీలకు లేదా ప్రభుత్వ అధికారులకు అప్పగించనున్నారు. ముఖ్యంగా తొమ్మిది జిల్లాల డీసీసీబీలకు జిల్లా కలెక్టర్లను బాధ్యులుగా నియమించడం ద్వారా పారదర్శకతను పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నిర్ణయం వల్ల భవిష్యత్తులో సహకార ఎన్నికలకు మార్గం సుగమం కానుంది. కొత్త జిల్లాల ప్రాతిపదికన ఈ సంఘాలను పునర్వ్యవస్థీకరించే అవకాశం కూడా ఉందని తెలుస్తోంది.

**సంచలన నిర్ణయం తీసుకున్న తెలంగాణ సర్కార్**

## సర్పంచ్ ని సన్మానించిన ఆవుల రాజిరెడ్డి



**సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 19** గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా గెలుపొందిన సర్పంచ్, వార్డ్ మెంబర్లను నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సన్మానించి అభినందించారు. కౌడిపల్లి మండలం మనం తాయపల్లి తాండ సర్పంచ్ అభ్యర్థి మాలోత్ లక్ష్మి చెన్యానాయక్ ఉప సర్పంచ్ రెడ్యా, వార్డు మెంబర్లు మూడు దేవి, మిటియ, అనిత, నందిని, రాజు, రమేష్ లను శాలువాతో సన్మానించి అభినందించారు. కలిసిమెలిసి ఉండి తండా అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు సంతోష్, మోహన్, గన్యా, శివరాం, నరేష్, సుభాష్, గోవింద్, కుమార్ ఉన్నారు.

## నూతన సర్పంచులకు ఘనంగా సన్మానం



**సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గం ప్రతినిధి 19డిసెంబర్** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన సర్పంచులకు శనివారం ఘనంగా సన్మానం నిర్వహించారు. మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి స్వగృహంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ నూతన సర్పంచులు రెడ్డిపల్లి అశోక్ గౌడ్, గొల్లపల్లి కృష్ణ గౌడ్, రత్నాపూర్ కండగారి ఆంజనేయులు, ఇబ్రహీంబాద్ నరేష్‌లను శాలువాలతో సన్మానించి ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజల ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా సర్పంచులు సమిష్టిగా పని చేయాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండదండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఐదు సంవత్సరాల పాలనలో మంచి పేరు ప్రతిష్టలు సాధించి, పార్టీకి అలాగే అండగా నిలిచిన కార్యకర్తలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్, ప్రముఖ సంఘ సేవకులు, కాంగ్రెస్ నాయకుడు బండారి గంగాధర్, గొల్లపల్లి పెద్ద నరసన్నతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులకు ఘన సన్మానం

### శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 19డిసెంబర్ సంగారెడ్డి జిల్లా** నారాయణఖేడ్ నియోజకవర్గంలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన నూతన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. నారాయణఖేడ్ పట్టణంలోని భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రజల నమ్మకానికి తగ్గట్టు పనిచేయాలని సూచించారు. గ్రామపంచాయతీల ద్వారా ప్రజలకు మెరుగైన పాలన అందిస్తూ మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని ఆకాంక్షించారు. సన్మానం పొందిన వారిలో శంకరంపేట్ (ఆ) జంగం రేణుక శ్రీనివాస్, విరోజీపల్లి కృష్ణ, జెమ్లా నాయక్ తండ విట్టల్ నాయక్, మూసాపేట్ అడివయ్య, జుక్కల్ ఏసమ్మ సామెల్, గోపని వెంకటాపూర్ రాణమ్మ%–%సాయిలు, టెంకట్టి కోణం సువర్ణ%–%అంజయ్య, మల్కాపూర్ తాండ మునావత్ రాజు, రామ్ రెడ్డి పేట్ జ్యోతి%–%ఈశ్వర్, రెక్యా నాయక్ తండ జాదవ్ అనూష బాయి%–%శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మాద్రి ప్రిథ్వీరాజ్



**సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి( డిసెంబర్19)** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం, పరిధిలోని కర్దనూర్ గ్రామంలో పాస్టర్ మాథ్యూ బాబు గారి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలలో %వీణ=% ఫౌండేషన్ కో%–%ఫౌండర్, %దీ=మా% పార్టీ నాయకులు మాద్రి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి, క్రిస్టియన్ సోదర సోదరీమణులకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సేవ, ఐక్యతకు ప్రతీక అని పేర్కొంటూ, అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో, ఐక్యతతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రాంత ప్రజలందరికీ మంచి ఆరోగ్యం, ఆనందం, సమృద్ధి కలగాలని ప్రార్థిస్తూ, ఇలాంటి వేడుకలు సమాజంలో సామరస్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణ చర్చి నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు







## ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడాలు

- దర్గాగా నిర్మాణాలు
- పట్టించుకోని అధికారులు
- విలువైన ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని భక్తుల డిమాండ్

**తిపురాంతకం, డిసెంబర్ 19 (సందేశం టైమ్స్):** త్రిపురాంతకం మండల కేంద్రంలో విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంత మవుతున్నాయి. ప్రభుత్వ భూముల్లో దర్గాగా పాగా వేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు.ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని త్రిపురాంతకం ప్రసిద్ధి ఆలయాల భక్తులు మరియు త్రిపురాంతక క్షేత్ర పరిరక్షణ విభాగ్ ఆద్వర్యంలో స్థానిక తహశీల్దార్ కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలు తొలగించాలని పిర్యాదు చేస్తున్న అధికారులు నిర్మాణాలు ఆపకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తోంది' అని భక్తులు అంటున్నారు .త్రిపురాంతకం మండల కేంద్రం లోని బాలా త్రిపుర సుందరీ దేవి అమ్మవారి ఆలయం దక్షణం వైపు త్రిపురాంతకం రెవిన్యూ సర్వే నెంబర్ 703 చెరువు తొట్టు ప్రభుత్వ భూమిలో అక్రమార్కులు పాగా వేసి అక్రమ నిర్మాణాలకు తెరదీశారు.ప్రభుత్వ ఆలయాల ఆదాయానికి గండి కొడుతూ శాంతి పూజలు హెూమాలు, అన్నప్రాసన, బారసాల చివరకు మనిషి శ్రీవైక్యం చెందాక చేసే పెద్ద ఖర్మలను సైతం గణపతి మందిరం లో నిర్వహిస్తూ ప్రసిద్ధి ఆలయాల హుండీ ఆదాయానికి గండి కొడుతున్నారు.బాలా త్రిపుర సుందరీ దేవి అమ్మవారి ఆలయ సమీపంలో ప్రభుత్వ స్థలాలలో కొందరు అక్రమార్కులు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన ఆఘ మేఘాల మీద అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు.అక్రమ నిర్మాణాలు చేసి ప్రసిద్ధి ఆలయాలకు వచ్చే ఆదాయానికి గండి కొడుతూ తమ ఆదాయాలను కులాల పేరుతో సత్రాల పేరుతో అన్నదానం పేరిట అక్రమ కట్టడాలకు తెరలేపారు.అక్రమ నిర్మాణాలను ఆపాల్సిన అధికారులు మాకు ఏమి తెలియదు అన్నట్టు చోద్యం చూస్తున్నారు.ఆలయాల అధికారి ని వివరణ అడుగగా మా పరిదిలో మేము ఆపటానికి లేదని తెలుపుచున్నారు.రెవిన్యూ అధికారులకు కొందరు పిర్యాదు చేసినా.. గ్రామ రెవిన్యూ అధికారి మేము నిర్మాణాలను ఆపమని చెప్పినప్పటికీ వాళ్ళు అపలేదంటూ కనీస భాద్యతగా నోటీసులు ఇవ్వకుండా అక్రమ కట్టడాలకు ప్రోత్సహించే విధంగా నేనేమి చెయ్యలేను అన్నారని సమాచారం.మండల తహసిల్దార్ ను వివరణ అడుగగా మేము విఆర్ఓ ను పంపి ఆపమని చెప్పాము.పునులు చేయటం లేదని వారు పేర్కొన్నారు.కానీ అక్కడ గురువారం సాయంత్రం 5.30 వరకు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలపై ఎవరొకరు పిర్యాదు చేస్తారనుకున్న ఆక్రమణ దారులు రాత్రికి రాత్రే అక్రమ కట్టడాలను కట్టాలని,కట్టిన తరువాత ఎవరు ఏమి చేయలేరని రాత్రి వేళల్లో కూడా డబ్బు ఖర్చు అయినా నిర్మాణాలు చేపట్టాలనే ఆలోచనతో ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం.ఈ అక్రమ నిర్మాణాలు నిలుపుదల చేస్తారో ఎవరైనా నిర్మించుకునే అవకాశం అధికారులు కల్పిస్తారో వేచి చూడాల్సిందే?

**ప్రభుత్వ భూములకు రక్షణ కరువు..**

త్రిపురాంతకం మండల కేంద్రంలో ప్రసిద్ధి ఆలయం శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి ఆలయాల సమీపంలో గల ప్రభుత్వ భూములకు రక్షణ కరువైంది. ప్రభుత్వ భూములను గుర్తించి బోర్డులు ఏర్పాటు చేయాల్సిన రెవిన్యూ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. ఆలయానికి పక్కనే ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు కొన సాగుతున్న అధికారులు మిన్న కుండి పోతున్నారనే ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి.

## సమస్యల పరిష్కారానికే ‘ప్రజా దర్బార్’

- తెదేపా సమన్వయకర్త రితీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ
- ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు



**కాశినాయన, డిసెంబర్ 19 (సందేశం టైమ్స్):** గ్రామాల్లో సమస్యలు పరిష్కరించేందుకే ‘ ప్రజా దర్బార్’ నిర్వహిస్తున్నట్లు బద్వేల్ నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త కె. రితిష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, క్షేత్రస్థాయిలోనే పరిష్కారం చూపేందుకు బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ రితేష్ రెడ్డి,మాజీ శాసనసభ్యురాలు కె. విజయమ్మ ఆధ్వర్యంలో కాశినాయన మండల కేంద్రమైన నరసాపురంలో శుక్రవారం ‘ప్రజా దర్బార్’ నిర్వహించారు.ఈ సందర్భంగా రితేష్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమం నియోజకవర్గంలోని ప్రతి గడపకూ చేరాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కాశినాయన మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల నుండి ఆయన స్వయంగా వినతులను స్వీకరించారు. ముఖ్యంగా పింఛన్లు, సాగునీటి సరఫరా, గ్రామీణ రోడ్ల నిర్మాణం, రెవిన్యూ సమస్యలపై ప్రజలు పెద్ద ఎత్తున వినతిపత్రాలు సమర్పించారు. ప్రజా దర్బార్‌లో వచ్చిన అర్జీలపై రితేష్ రెడ్డి అక్కడికక్కడే పరిష్కారానికి చొరవ చూపారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్ , రెవిన్యూ ఇన్ స్పెక్టర్, ఎస్ ఐ,ఎలక్ట్రికల్ ఏఈ లతో సమీక్ష నిర్వహించి, పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు. “అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని,సామాన్యుడు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదు” అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి, మండల స్థాయి అధికారులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో మండల ప్రజలు పాల్గొన్నారు.

## కల్లుగీత వృత్తికి రక్షణ కల్పించాలి

- శాంపిల్ల పేరిట దాడులు ఆపాలి
- కాంగ్రెస్ హామీలు వెంటనే అమలు చేయాలి
- కల్లుగీత కార్మిక సంఘం డిమాండ్



**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 19డిసెంబర్** కల్లుగీత వృత్తికి రక్షణ కల్పించాలని, కల్లు దుకాణాలపై శాంపిల్ల పేరిట ఎక్సైజ్ అధికారులు జరుపుతున్న దాడులను వెంటనే ఆపాలని కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సంగారెడ్డి పట్టణంలోని సుందరయ్య భవనంలో శనివారం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఆశన్న గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు ఆశన్న గౌడ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో అక్రమంగా నడుస్తున్న మద్యం బెల్టు షాపులపై చర్యలు తీసుకోకుండా, కల్లు దుకాణాలపై మాత్రమే విచ్చలవిడిగా దాడులు చేస్తూ గీత కార్మికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా గీత కార్మికులకు, గౌడ కులస్తులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. వెంటనే హామీలను అమలు చేసి, కల్లుగీత వృత్తి రక్షణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం కోసం బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు కేటాయించి ఖర్చు చేయాలని కోరారు. ఎన్నికలు పూర్తైన నేపథ్యంలో ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న %ఖీ% లైసెన్సులను వెంటనే మంజూరు చేయాలని, పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న గీత కార్మికులకు పెన్షన్‌ను రూ.4,000లకు పెంచి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. సంగారెడ్డి జిల్లాలో గౌడ కులానికి చెందిన 25 మంది సర్పంచులు గెలవడం అభినందనీయమని, గెలిచిన సర్పంచులందరికీ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు అంజా గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ గౌడ్, రామా గౌడ్, నరసింహ గౌడ్, భూమా గౌడ్, యాద గౌడ్, ఎల్లేశం గౌడ్, సత్యనారాయణ గౌడ్, మల్లేశం గౌడ్, వెంకటేష్ గౌడ్, ఎల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస కారవాన్ పోస్టర్ ఆవిష్కరించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు..




**(సందేశం టైమ్స్):** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు విశాఖపట్నంలోని ఒక హెూటల్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలి సారిగా ప్రవేశపెట్టిన టూరిజం కారవాన్ – “శ్రీనివాస కారవాన్” కు సంబంధించిన పోస్టర్ మరియు బ్రోచర్‌ను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సమన్వయంతో నిర్వహించబడింది. ఈ టూరిజం కారవాన్ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలోని ధ్యాన, వారసత్వ, తీరప్రాంత మరియు సాహస పర్యటన మార్గాలను అనుసంధానించి, ఆధునిక కారవాన్ పర్యటన సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ప్రాజెక్ట్‌ను నెల్లూరు – మేనేజింగ్ డైరెక్టర్ వై. శ్రీనివాస్ రెడ్డి మరియు విశాఖపట్నం – ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. కె. శృతి పూర్తి బాధ్యతలతో అమలు చేస్తున్నారు. అదే సందర్భంలో నిర్వహించిన సమ్మిట్‌లో, ఆంధ్రప్రదేశ్ టూరిజం అధికారుల సమక్షంలో, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధి మండలి (తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం ద్వారా రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధికి అవసరమైన పెట్టుబడులు, మౌలిక వసతులు మరియు ప్రైవేట్ భాగస్వామ్యాలను ప్రోత్సహించనున్నారు.

# నకిలీ ఎస్ ఎస్ ఈ సిగరెట్లపై కె టి, జి భారీ దాడులు

## ఢిల్లీ ఎన్ సి ఆర్ లో 14 హోల్‌సేలర్లపై ఒకే రోజులో సమన్వయ రైడ్స్..



**న్యూఢిల్లీ సందేశం టైమ్స్ ప్రతినిధి డిసెంబర్ 19, 2025:** నకిలీ ఈ ఎస్ ఎస్ ఈ అక్రమ వ్యాపారాన్ని అరికట్టేందుకు కె టి, జి తన లీగల్ భాగస్వామి ఎస్.ఎస్. రాణా అండ్ కో, అమలు అధికారులతో కలిసి ఢిల్లీ ఎన్ సి ఆర్ ప్రాంతంలో ఒకే రోజులో 14 హోల్‌సేలర్లపై సమన్వయంతో కూడిన దాడులు నిర్వహించింది. ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు జరిగిన ఈ రైడ్స్‌లో, ఈ ఎస్ ఎస్ ఈ ట్రేడ్‌మార్క్‌తో విక్రయించబడుతున్న నకిలీ సిగరెట్లను భారీగా స్వాధీనం చేసుకున్నారు. దాడుల సమయంలో పరిశీలించిన పత్రాల్లో ఎక్కడా సక్రమమైన రికార్డు నిర్వహణ లేకపోవడం వెలుగులోకి వచ్చింది. ఇది నకిలీ వ్యాపారం పూర్తిగా అసంఘటితంగా కొనసాగుతున్నట్టు స్పష్టం చేస్తోంది. ఈ చర్యలతో అక్రమ సరఫరా గొలుసు తీవ్రంగా దెబ్బతిన్నదని కె టి, జి తెలిపింది. ఈ కేసులో మొత్తం 14 మంది నిందితులపై ఢిల్లీ హైకోర్టులో కేసు నమోదు చేయబడింది. భారతదేశంలోని పలు నగరాల్లో నకిలీ,అక్రమ పొగాకు ఉత్పత్తులు విస్తరిస్తున్న నేపథ్యంలో కె టి, జి దేశవ్యాప్తంగా కఠిన చర్యలు చేపట్టనున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా త్వరలోనే ముంబయి, బెంగళూరు, చెన్నై మరియు హైదరాబాద్‌లలో మరిన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు చేపట్టనుంది. ఈ సందర్భంగా కె టి,జి హెడ్‌క్వార్టర్స్‌లోని ఐ పి డివిజన్ డైరెక్టర్ మిస్టర్ యంగ్-హూన్ కిమ్ మాట్లాడుతూ, ఇలాంటి ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు వినియోగదారుల రక్షణ పట్ల కె టి, జి నిబద్ధతకు నిదర్శనం. ప్రతి వినియోగదారుడికి అసలైన, నాణ్యమైన ఉత్పత్తులు మాత్రమే అందాలి. ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే నకిలీ ఉత్పత్తులపై మేము ఎలాంటి రాజీ పడము. ఈ ఎస్ ఎస్ ఈ ట్రేడ్ మార్క్‌ను దుర్వినియోగం చేసే వారిపై కఠిన చర్యలు కొనసాగిస్తాం అని తెలిపారు. కె టి, జి నకిలీ ఈ ఎస్ ఎస్ ఈ సిగరెట్ల తయారీ, పంపిణీ లేదా విక్రయాల్లో పాల్గొనే వారిపై సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. వినియోగదారులు ఈ ఎస్ ఎస్ ఈ కేవలం అధికారిక డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని సూచించింది.


# బీఆర్ఎస్ మద్దతుతో బోరంచలో తల్లి - కొడుకు





**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 19డిసెంబర్** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం బోరంచ గ్రామంలో జరిగిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో ఒకే కుటుంబానికి చెందిన తల్లి, కొడుకు వార్డు మెంబర్లుగా ఘన విజయం సాధించారు. 1వ వార్డు నుంచి కొడుకు 23 ఓట్ల మెజారిటీతో, 9వ వార్డు నుంచి తల్లి 31 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. తమను గెలిపించిన ఓటర్లకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బీసీ ఐక్య వేదిక ముఖ్య సలహాదారులు గా పట్లూరి కృష్ణమోహన్..



**శేరిలింగంపల్లి సందేశం టైమ్స్ ప్రతినిధి..** తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బీసీ ఐక్యవేదిక నాయకులు, ముఖ్య సలహాదారుగా నియమితులైన పట్లూరి కృష్ణమోహన్ కి బేరి చేతుల మీదుగా నియామక పత్రం అందజేయడం జరిగింది. నియమితులైన కృష్ణమోహన్ బిసి అధ్యక్షుల ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ కులాల సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సంఘాల వారికి న్యాయం చేకూరుస్తానని వారికి ఏ సమస్యలు వచ్చినా రాష్ట్ర కమిటీ తరఫున సంప్రదించి వారికి మా సహాయ సహకారాలు అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ హరికృష్ణ చారి, బీసీ నాయకులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి చర్యలుతీసుకోవాలని బిజెపి నేతల వినతి

**మియాపూర్ సందేశం టైమ్స్ ప్రతినిధి..** మియాపూర్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య వల్ల చాలా కాలంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను తగ్గించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి నేతలు మియాపూర్ ట్రాఫిక్ సి ఐ ప్రశాంత్ కు వినతి పత్రం అందజేశారు. బొల్లారం, బాచుపల్లి వైపు నుండి మియాపూర్ వైపు నుండి వచ్చి కూకట్ పల్లి వైపు వెళ్ళే వాహనాలను కచ్చితంగా ఎడమ వైపు నుండి వెళ్లే విధంగా మళ్లించాలని, దీనివల్ల ప్రజలు ట్రాఫిక్ సమస్య నుండి కొంత ఉపశమనం కలుగుతుందని దీనికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. రోడ్డు మీదకు వచ్చిన సైన్ బోర్డులను, వ్యాపార సముదాయాల ముందున్న ఫుట్ పాత్ ఆక్రమణలు కూడా తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి మాణిక్ రావు, సీనియర్ నాయకులు, గుండె గణేష్ ముదిరాజ్, రవి గౌడ్, ప్రభాకర్ , అభిరామ్ లు పాల్గొన్నారు.

# బడుగుల లీడర్ కొర్వి కృష్ణ స్వామి : నీలం మధు ముదిరాజ్..






**సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి (డిసెంబర్ 19)** శుక్రవారం కొరవి కృష్ణస్వామి ముదిరాజ్ వర్ధంతి పురస్కరించుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన నీలం మధు. హైదరాబాద్ నగర మేయర్ గా పని చేసి ఆయన ముందుచూపుతో చేసిన నగర మాస్టర్ ప్లాన్ చిరస్థాయిగా నిలిచిపోయింది అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగుల ముద్దుబిడ్డ మహానేత కొర్వి కృష్ణస్వామి అని, ఆయన ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత, పాత్రికేయుడు, విద్యావేత్త, బహుముఖ ప్రజ్ఞాశీలి అని ఆయన బహుజనుల పక్షాన ఉండి వారి అభివృద్ధికి ఎంతో కృషి చేశాడన్నారు. ఆ మహానేత ఆశయాలను ఆయన స్ఫూర్తితో మనమంతా కలిసి ముందుకు తీసుకెళ్దాం అని పిలుపునిచ్చారు.

# హిందూ - ముస్లింల కలయిక కు ప్రతిరూపాలైన అష్ఫాఖ్-రాంప్రసాద్ బిస్మిల్ ల సంస్మరణ!







**సందేశం టైమ్స్** ఆంగ్లేయులచే 1927 డిసెంబర్ 19న ఉరితీయబడిన రోజు సందర్భంగా ఈరోజు గన్నవరం రోడ్, మార్టూరులో సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్ మరియు ముస్లిం చైతన్య వేదిక ఆధ్వర్యంలో నివాళిలు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్ కేంద్ర కమిటీ సభ్యులు మహ్మద్ భాషా మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య చరిత్రలో అగ్నియుగం నాటి విప్లవ పోరాట యోధులు అష్ఫాఖ్-రాంప్రసాద్ బిస్మిల్ మధ్య స్నేహబంధం త్యాగపూరితమైంది. మత ధర్మాలను బట్టి ఇద్దరి ధార్మిక బాటలు వేర్వేరుగా ఉన్నప్పటికీ బ్రిటిష్ పాలకుల కబంధ హస్తాల నుండి మాతృభూమిని విముక్తి చేయాలన్న తిరుగులేని వారి సంకల్పం ఇద్దరి మార్గాన్ని ఏకం చేసింది. ఆనాటి స్నేహబంధం ఈనాటికీ ఆదర్శనీయంగా హిందూ - ముస్లింల ఐక్యత కు చిహ్నంగా నిలిచింది. మతాలకు అతీతంగా వ్యవహరించిన అష్ఫాఖ్-బిస్మిల్ మిత్రద్వయం కలిసి మాతృభూమి విముక్తి పోరాటంలో పాల్గొనటమే కాకుండా కంటకప్రాయమైన వారి మార్గంలో ఎదురైన అన్ని కష్ట నష్టాలతో పాటు చివరకు ఉరిశిక్షలను కూడా సంతోషంగా స్వీకరించి చిరస్మరణీయు లు అయ్యారన్నారు. వారి త్యాగ స్ఫూర్తి నేటి హిందూ -ముస్లిం యువతకు ఎంతో ఆదరశనీయ మన్నారు. ఈ కార్యక్రమం లో బిసి, ఎస్సి,ఎస్టీ, మైనారిటీ ఐక్య వేదిక ఉమ్మడి ప్రకాశం జిల్లా కన్వీనర్ దేవరపల్లి రాము, అంబేద్కర్ జ్ఞాన సొసైటీ అధ్యక్షుడు మైలా. నాగేశ్వరావు, పఠాన్ వలి, పఠాన్.బాబు, షేక్.ఆదంబీ, నాగేంద్ర, కరిముల్లా, దాసు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడికి ఘన సన్మానం



**సందేశం టైమ్స్ హైదరాబాద్ :** తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీ ఏ.పీ. జితేందర్ రెడ్డి గారు (తెలంగాణ ప్రభుత్వ క్రీడల సలహాదారు) బాధ్యతలు చేపట్టి ఒక సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా, అసోసియేషన్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఆయనకు ఘనంగా సన్మానం నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ శ్రీ మల్లారెడ్డి గారు, ఖజాంచి శ్రీ డి. సతీష్ గౌడ్ గారు, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు శ్రీ ఏ. ప్రవీణ్ కుమార్ గారు పాల్గొని, క్రీడల అభివృద్ధికి అధ్యక్షుడు అందిస్తున్న సేవలను కొనియాడారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని క్రీడా విజయాలు సాధించేలా నాయకత్వం అందించాలని ఆకాంక్షించారు.

# ఆయిల్ బాల్స్ విడుదల



**పులివెందుల డిసెంబర్ 19 (సందేశం టైమ్స్)** పులివెందుల అర్బన్ పరిధిలోని చిన్నరంగాపురం లో నీరు నిలిచిన చోట దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు దోమ లార్వా దశలోనే నిర్మూలన కొరకు నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వదలడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ దోమల లార్వా నిర్మూలనలో ఆయిల్ బాల్స్ ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తాయన్నారు. నీటి మీద ఆయిల్ పొర ఏర్పడుతుంది లార్వా శ్వాస తీసుకోలేక మరణిస్తాయని సాధారణ ఆయిల్ కంటే ఆయిల్ బాల్స్ ప్రభావం ఎక్కువ కాలం ఉంటుందన్నారు. తరచూ వేయాల్సిన అవసరం ఉండదన్నారు. దోమలు వృద్ధి చెందకుండా ఉండాలి అంటే నీరు నిల్వ ఉండకుండా చేయడం, వారానికి ఒకసారి ఫ్రైడే%-%డ్రైడే పాటించడం. పాత టైర్లు, డబ్బాలు, కొబ్బరి చిప్పలు తొలగించడం, నీటి ట్యాంకులు, డ్రమ్ములను మూతలతో ఉంచడం, మురుగు నీటి సరైన ప్రవాహం, నిర్మాణ ప్రదేశాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని సిద్దయ్య అన్నారు. కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్తలు శేషగిరి నాయక్, ప్రశాంతి, మహిళా పోలీస్ కవిత పాల్గొన్నారు.

# డిజిటలైజేషన్ కు ప్రభుత్వం పెద్దపీట



**పులివెందుల డిసెంబర్ 19 (సందేశం టైమ్స్):** అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి అలాగే డిజిటలైజేషన్‌కు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన అంగన్వాడీ సిబ్బందికి ప్రభుత్వం కేటాయించిన శామ్‌సంగ్ గెలాక్సీ 5%+% ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జోగిరెడ్డి గారు మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవడం ద్వారా క్షేత్రస్థాయిలో పనితీరు మెరుగుపడుతుందన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు చిన్నారుల పౌష్టికాహార వివరాలు, ఆరోగ్య సూచికలను ఎప్పటికప్పుడు నమోదు చేసేందుకు ఈ 5జి ఫోన్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడంలో అమలు చేయడంలో అంగన్వాడీల పాత్ర కీలకమని, వారికి ఈ స్మార్ట్ ఫోన్లు మరింత శక్తినిస్తాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపి ఎడ్యుకేషన్ ఇన్ఫ్రాస్ట్రాచర్ డైరెక్టర్ అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, ఆర్డీవో చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times3-82, Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508206Gmail : sandeshamtimes@gmail.comWebsite: https://sandeshamtimes.comPublisher : MADDINENI NAGESWARA RAOAddress104, HILLS APARTMENT, Press (Name & Address)SUNDAY PRINTING PRESS3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH-522006